కథ

# ఉచ్చు

**రాహుల్ నా చిరకాల ప్రత్యర్థి. దొంగనోట్ల తయారీలోనూ, మారకంలోనూ మేమిద్దరం ఒకరినిమించినవారం ఒకరం. ఎదుటివాడిని దెబ్బతీసి వ్యాపారంలో పోటీ లేకుండా చేసుకోవాలని మేమిద్దరం ఎప్పటికప్పుడు ప్ర యత్నాలు చేస్తుంటాం. ఆ ప్రయత్నాలు ఈమధ్య మరింత ఎక్కువయ్యాయి.**

నా అనుచరులు నాకున్నట్లే..రాహుల్ అనుచరులు రాహుల్‌కున్నారు. మా ఇద్దరి వ్యాపారానికి ప్రమాదం సంభవించే పరిస్థితులు ఎన్నిసార్లు వస్తుంటాయి. ఆ సమయాన మాత్రం మమ్మల్ని ఇద్దరినీ మించిన మిత్రులు మరెవరూ ఉండరు.

అవసరమైనప్పుడు మిత్రులుగా వ్యవహరిస్తూ, వ్యాపారంలో పైకి రావడానికి ఏలువిచేతే ఎదుటివాడి ప్రాణాలు తీయడానికి సిద్ధపడే కిరాతకులం మేం. ఇటువంటి షర్తి ఉండేవారికి ఇవన్నీ మామూలే.

అచ్చు వేసిన దొంగనోట్లను జనబాహుళ్యంలోకి ఎలా ప్రవేశపెట్టాలో నేను నా అనుచరులకు వివరిస్తుండగా నా ఛాంబర్‌లోకి అడుగుపెట్టాడు అలోక్‌నాథ్. అతను నా కుడిభుజంలాంటివాడు. ''సర్! రాహుల్ రేపు బ్యాంకునించి అయిదు లక్షలు విత్ డ్రా చేయబోతున్నాడు'' అని చెప్పాడు. సేకరించిన సమాచారం ఎంత చిన్నదైనా నా చెవిన వేయాలన్నది నా ఇన్‌స్ట్రక్షన్స్. అయితే ఇప్పుడు అలోక్‌నాథ్ చెప్పిన విషయం అంత చిన్నదేమీకాదు.

అప్పటికప్పుడు నా క్రిమినల్ బ్రెయిన్ రాహుల్ విషయంలో ఏం చేయాలో చురుకుగా ఆలోచించింది. క్షణంలో పథకం తయారైంది. నా కళ్ళల్లో మెరుపు, పెదవుల మీద చిరునవ్వు కదలాడాయి. 'రాహుల్! ఇంతటితో నీ చరిత్ర ముగిసిపోతుంది' అనుకున్నాను. తెలీకుండానే సన్నగా విజిల్ వేశాను. నా విజిల్‌కి అర్థం తెలిసిన అలోక్‌నాథ్ నా వంక చూసి సంతోషంగా నవ్వాడు.

రాహుల్ ఏ బ్యాంకునించి డబ్బు విత్ డ్రా చేయబోతున్నాడో, ఏ సమయంలో బ్యాంకుకి వెళ్తాడో, ఎటువంటి వెహికల్ ఉపయోగిస్తాడో, డబ్బు తేవడానికి ఎటువంటి సూట్‌కేస్ ఉపయోగిస్తాడో అన్నీ వివరంగా తెలుసుకున్నాను.

ఆ రాత్రి తృప్తిగా విస్కీ త్రాగాను. నా ఇష్టమైన కాల్ గాళ్ రోజీని నా బంగ్లాకు రప్పించుకున్నాను. నా సంతోషం గమనించి రోజీ మరింత హుషారుగా సమయం గడిపింది.తెల్లవారింది. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని పైకి లేచాను. మరుక్షణం నుంచి నా బాడీ అలర్ట్ అవుతుంది. స్నానం పూర్తిచేసి బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్నాను. తరువాత డ్రెస్సింగ్ టేబుల్ ముందు కూర్చుని మేకప్ కిట్ ఓపెన్ చేశాను. అరగంటలో నా రూపం మారింది.

కనుబొమలు దట్టంగా మారి పొడవు తగ్గాయి. కళ్లకు చిన్న కూలింగ్ గ్లాసులు, అక్కడక్కడా తెల్లబడిన వెంట్రుకలు. మీసం తీసేశాను. తలకు టోపీ. మెడకు మఫ్లర్, కొద్దిగా నలిగిన ఖాకీ డ్రెస్.

మేకప్ పూర్తయ్యాక అద్దంలో మరోసారి నా రూపం చూసుకున్నాను. తృప్తిగా అనిపించింది. టాక్సీ డ్రైవర్‌గా నటించడానికి సరిపోయే రూపం అది. నేను రూపం మార్చిస్తే నా అనుచరులు సైతం నన్ను గుర్తుపట్టలేరని నాకు తెలుసు. అందులో నాకంత నైపుణ్యం ఉంది. ఇక నా నడక..ఆహార్యం అన్నీ మారిపోతాయి.

అయిదు నిముషాల్లో చిన్నగా నడుచుకుని వెళ్లి టాక్సీస్టాండ్ చేరాను. అక్కడ నా కోసం సిద్ధంగా ఉంచిన టాక్సీ నెంబర్ నాకు బాగా తెలుసు. అందుకే నేరుగా ఆ టాక్సీ దగ్గరకు వెళ్ళి డోర్ తెరిచి, నా చేతిలోని బ్రీఫ్‌కేస్ లోపల పెట్టి టాక్సీ స్టార్ట్ చేశాను.

రాహుల్ వెళ్లే బ్యాంకుకి కాస్తంత దూరంగా టాక్సీ ఆపాను. రిస్టువాచి వంక చూశాను. చకచకా పరుగెత్తుతోంది అది. సమయం పదిన్నర అయింది. నా అంచనా ప్రకారం అయిదు నిముషాల్లో రాహుల్ రావాలి. అనుకున్నట్లే అయిదు నిముషాల్లో రాహుల్ కారు వచ్చి బ్యాంకు ముందాగింది. రాహుల్ కారు దిగి బ్యాంకు లోపలకు నడిచాడు. అతని చేతిలో బ్రీఫ్‌కేస్ ఉంది. ఆ బ్రీఫ్‌కేస్ రంగు, సైజ్ పూర్తిగా నా దగ్గరున్న బ్రీఫ్‌కేసును పోలి ఉంది. రాహుల్ కారు డ్రయివర్ సిగరెట్ కాల్చడానికి కాస్తంత ప్రక్కకు వెళ్లాడు

నేను ఎటువంటి ఉద్వేగం లేకుండా ప్రశాంతంగా ఉన్నాను. నా దృష్టి ఓ గుడ్డి భిక్షగాడి మీద పడింది. వాడు తడుముకుంటూ మెల్లగా నడుస్తున్నాడు.

రాహుల్ కారు దగ్గరకు రాగానే కాలికేదో ఎదురుదెబ్బ తగిలి క్రిందపడ్డాడు. వాడి చేతిలోని చిల్లర నాణేలు క్రిందపడ్డాయి. వాడు క్రిందకు ఒంగి తడుము కుంటూ నాణేలు ఏరి జేబులో వేసుకోవడమే అందరూ గమనించగలరు. కానీ వాడి చేయి చురుకుగా కదిలి రాహుల్ కారుటైరులోని గాలి పోయేలా చేయగలగడం నేను మాత్రమే గమనించగలను.

గుడ్డి భిక్షగాడి వేషంలోని నా అనుచరుడు పని పూర్తిచేసి మాయమయ్యాడు. సరిగ్గా పది నిముషాల్లో రాహుల్ బయటికొచ్చాడు.

డ్రయివర్ కారు స్టార్ట్ చేశాడు. బ్యాక్ టైర్‌లో గాలి లేదని గ్రహించి క్రిందకు దిగి పరిశీలించి విషయం రాహుల్‌కి చెప్పాడు.

రాహుల్ రిస్ట్‌వాచ్ వంక చూశాడు. మరుక్షణం మరో వెహికల్ కోసం దృష్టి సారించాడు. అంతా నేను ప్లాన్ చేసిన ప్రకారమే జరుగుతున్నది. నేను టాక్సీ స్టార్ట్ చేసి హారన్ మోగిస్తూ ముందుకు సాగాను. అనుకున్నట్టే రాహుల్ దృష్టి నా టాక్సీ మీద పడింది. నేను టాక్సీ ఆపి ''టాక్సీ కావాలా సార్!'' అని అడిగాను. అతను డోర్ తెరిచి కూర్చుని ఎక్కడికి పోవాలో చెప్పాడు. చేతిలోని బ్రీఫ్‌కేస్ నిర్లక్ష్యంగా సీటు మీద పడేశాడు.

మీటర్ వేసి నేను టాక్సీ స్టార్ట్ చేశాను. అతని ముఖ కవళికల్ని బట్టి అతను నన్నేమాత్రం గుర్తుపట్టలేదని స్పష్టంగా తెలిసిపోయింది. కారులో ఉన్న రాహుల్‌ని చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉంది. ప్రత్యర్థి నేను ఏర్పర్చిన ఉచ్చులో చిక్కుకోబోతున్నాడు. మరికొద్దిసేపట్లో పోలీసులకు చిక్కి సెల్‌లో ఉంటాడు. నా పెదవులమీద చిరునవ్వు మెరిసింది. ఆ ఆనందం సంపూర్ణంగా అనుభవించడానికే ఈ పని నేను వేరెవ్వరికీ అప్పగించలేదు.

స్టీరింగ్ మీద నా చేతులు చురుకుగా కదులుతున్నాయి. నా శత్రువును ఉచ్చులోకి లాగడానికి పావులు కదుపుతున్నాను. అది తెలీని స్థితిలో ఉన్న రాహుల్ మీద జాలి కలిగింది.


దూరాన ట్రాఫిక్‌జామ్ అయింది. నా కాలు మెల్లగా బ్రేక్‌ని తాకింది. టాక్సీ మరికొంత దూరం ముందుకి వెళ్ళి ఆగింది. ''ఏమయింది?'' అసహనంగా ప్రశ్నించాడు రాహుల్.

''ట్రాఫిక్ జామయింది సార్!'' అన్నాను. నా స్వరాన్ని నేను అద్భుతంగా మార్చగలిగాను. నిజానికి నా స్వరం రాహుల్‌కి సుపరిచితం. అయినా అతను గుర్తించలేనంతగా స్వరం మార్చాను.

అంతలో ఓ కారు వచ్చి నా టాక్సీ ప్రక్కన ఆగింది. కారు డ్రైవ్ చేస్తున్న అమ్మాయి నిజంగా స్టన్నింగ్ బ్యూటీ. ఆమె గాలికి కదలాడుతున్న ముంగురులు సరిచేసుకుంటూ ఓ క్షణం రాహుల్ వంక చూసింది.

పైట చెదిరి, ఆమె ఎదపొంగులు రెచ్చగొట్టే భంగి

ఎన్ శివనాగేశ్వరరావు



మ

కనిపిస్తున్నాయి. అది గమనించనట్లు ఆమె  క్ష్యంగా ఉంది.

ఓ నిముషం తర్వాత రాహుల్ టాక్సీలోం క్రిందకు దిగాడు. అతనికి అమ్మాయిల పి ఉందని నాకు బాగా తెలుసు. ట్రాఫిక్ జా అయ్యేలా చిన్న ఏక్సిడెంట్ జరిపించింది, నా టా ప్రక్కనే ఆగేట్లు సన్నింగ్ బ్యూటీని ఏర్పా చేసింది నేనే. నా పథకం ఫలించి రాహుల్ క్రిం దిగాడు.

నేనాక్షణం సద్వినియోగం చేసుకున్నాను. మెరు వేగంతో నా దగ్గరున్న బ్రీఫ్‌కేసును వెనక సీటు పెట్టి అక్కడున్న బ్రీఫ్‌కేసును నా దగ్గర మార్చాను. పది నిముషాలకు ట్రాఫిక్ క్లియ అయింది. స్టన్నింగ్ బ్యూటీ కారు స్టార్ట్ చేసింది. రాహుల్ కూడా నా క్సీ ఎక్కాడు.

రాహుల్ చెప్పినచ ట టాక్సీ ఆపాను. అతను మీటర్ మీద పది రూపాయలు ఎక్కువిచ్చాడు. థ్యాంక్స్ చెప్పాను అతను చేతిలోని బ్రీఫ్‌కేసుతో లోపలికి నడిచ డు.

నేను ఒక బ్లిక్ టెలిఫోన్ బూత్ దగ్గర టాక్సీ ఆపి పో సులకి ఫోన్ చేశాను. రాహుల్ ఎక్కడున్నాడ చెప్పి వెంటనే వెళ్తే అతని దగ్గరున్న బ్రీఫ్‌కేసులో అయిదు లక్షల రూపాయల దొంగ నోట్లు దొరుకుతాయని ఇన్‌ఫార్మ్ చేశాను. పోలీసులు తక్షణం రంగంలోకి దిగుతారని నాకు బాగా తెలుసు.

నేను నా నివాసం చేర ను. రాహుల్ బ్యాంకు నుంచి విత్‌డ్రా చేసిన డబ్బు  దగ్గర ఉంది. నేను దొంగ నోట్లు ఉంచిన బ్రీఫ్‌కే  రాహుల్ దగ్గర ఉంది. పోలీసులకు అతనా బ్రీఫ్‌కే తో దొరికితే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డట్టే. అతని దగ్గర దొంగనోట్లు ఉన్న విషయం ఎరుగని రా ల్ అలెర్ట్ అయ్యే అవకాశం లేదు. కాబట్టి రాహు కి జైలు శిక్ష తప్పదు. తనకు పోటీ ఉండదు. రాహు  వంటి తెలివిగల ప్రత్యర్థిని ఉచ్చులో బిగించగలిగి ందుకు నాకు గర్వమనిపించింది. నన్ను నేను అభి ందించుకున్నాను.

నేను రిలాక్స్ అవబో తుండగా బయట ఏదో వెహికల్ ఆగిన శబ్దం నా వి న పడింది. నా సిక్త్ సెన్స్ ప్రమాదాన్ని సూచించింది. నేను రాహుల్ దగ్గర కొట్టేసిన బ్రీఫ్‌కేసు ఓపెన్ చేశాను. అందులోంచి ఒక నోట్లకట్ట బయటకు తీసి చూశాను. ఇన్ని సంవత్సరాల అనుభవంతో చాలా తేలికగా గుర్తించాను అవి దొంగనోట్లని. రాహుల్ ఆడిన డ్రామా అర్థమైపోయింది. మరుక్షణం అలర్ట్ అవ్వబోతుండగా తలుపులు తోసుకుని పోలీసులు లోపలకి ప్రవేశించారు.

నా చేతులకు బేడీలు పడ్డాయి. బయటకు వస్తుంటే ఎదురుగా రాహుల్ కనిపించాడు. చూయింగ్‌గమ్ నములుతూ సన్నగా నవ్వాడు.

ఆ నవ్వుకు అర్థం నాకు బాగా తెలుసు. శత్రువు ఏర్పాటుచేసిన ఉచ్చులో చిక్కకుండా, అతన్నే ఆ ఉచ్చులో ఇరికించినప్పుడు ప్రత్యర్థి నవ్వే నవ్వది.

పోలీసు జీప్ ఎక్కే ముందు ''ఒక్క నిముషం రాహుల్‌తో మాట్లాడాలి'' అన్నాను.

పోలీసులు అభ్యంతరం చెప్పలేదు. రాహుల్ని ప్రక్కకు తీసుకుపోయి ''ఏం జరిగింది?'' అని అడిగాను.

అప్పుడు చెప్పాడు రాహుల్.

''నీకు రోజీ అనే కాల్‌గాళ్ అంటే ఇష్టమని నాకు తెలుసు. నీకు బాగా సంతోషం కలిగినప్పుడే ఆ కాల్‌గాళ్‌ని పిలుస్తావని తెలుసు.

నీకు సంతోషం కలిగేది రెండే రెండుసార్లు. ఒకటి నన్ను దెబ్బతీసినప్పుడు, రెండు నన్ను దెబ్బతీయగలననుకున్నప్పుడు.

రోజీ నీ దగ్గరకు రావడం బట్టి నువ్వు నన్ను దెబ్బ తీయడానికి ఏదో పథకం వేసావని అర్థం అయింది. నీ అనుచరులు నేను బ్యాంకుకి వెళ్ళే విషయం గురించి వాకబు చేయడం తెలిసింది. నేను బ్యాంకు నుంచి విత్‌డ్రా చేసిన ఆఫ్టరాల్ అయిదు లక్షలు దొంగిలించాల్సిన అవసరం నీకు లేదు. అంటే మరో రకంగా నన్ను ఉచ్చులో బిగించబోతున్నావని ఊహించాను. అందుకే దొంగనోట్లున్న బ్రీఫ్‌కేసుతో బ్యాంకుకి వెళ్లానే గానీ సొమ్ము డ్రా చేయలేదు. తరువాత ఏం జరిగిందో నీకు తెలుసు కదా!'' అన్నాడు రాహుల్.

''కంగ్రాట్స్'' అని వెళ్ళి పోలీసు జీప్ ఎక్కాను.

అప్పుడే నా మస్తిష్కం పోలీసులనించి తప్పించుకుని రాహుల్‌ని ఎలా ఉచ్చులో బిగించాలా? అని ఆలోచించడం మొదలుపెట్టింది.